జ్యోతి మినీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# ని(శ్శా)...నీ

—చెల్లూరి సీతా రాజేశ్వర రావు

మా వెంకటప్పయ్యకి మూడవష్టం కల్సివచ్చింది పాతిక వేలదాకా, వెంటనే నా దగ్గరకి పరిగెత్తుకుని వచ్చాడు.

"ఓ రబ్బీ! ఎవుసం మానేశాను. ఈ డబ్బుని పెంచి పెద్దచెయ్యాలి. ఏదయినా సలహా చెప్పు."

వెంక టప్పయ్యకి నా మీద ఆ మాత్రం గౌరవం వున్నందుకు సంతోషించాను.. మా ఆవిడ్ని పిలిచి కాఫీ తెమ్మన్నాను.

"ఓరబ్బీ ఓ కలర్ బొమ్మ తీసిసదేయనా?"

"వద్దు మావా. మన ప్రేక్షకులు తిక్క శంకరయ్యలు. దేన్ని శభాష్ అంటారో దేన్ని తిప్పికొడతారో తెలిసి సిదవదు. చోళాలో దిగి పాండీబజార్లో తేలతావు"

వెంకటప్పయ్య కాఫీ తాగుతూ "పోనీ! సమితి ఎలచ్చన్లో నామినేసను గుద్దేయనేటి?" అడిగాడు.

పకపకా నవ్వి "మళ్లాఇటువచ్చావా? ఇప్పుడే గాలి బలంగాలేదు. పైగానువ్వు కొత్త బిచ్చగాడివి. ఎవరూ నమ్మరు అన్నా.

"మరేటిసెయ్యను?" బట్టతల సవరించుకుంటూ అడిగాడు.

నేను సిగరెట్ వెలిగించి కుర్చీలో వెనక్కి జారగిల్లపడ్డాను. వెంకటప్పయ్య నాకంటే పెద్దవాడే. వయసు శతాబ్దంలో సగం. ఇప్పటిదాకా పల్లెలోనే గడిపాడు

ఏ వ్యాపారం లాభిస్తుందో ఆలోచించి చెప్పాను. వెంకటప్పయ్య పెదవి విరిచాడు "నువ్వేదో పొడిసేత్తావను కున్నాను ఇందులో ఏం సంపాదిత్తాం బాబీద?"

వెంకటప్పయ్యకి నచ్చ చెప్పాను. బోధపరిచాను"

"సరి నువ్వు చెప్తున్నావుకన దిగు తున్నాను. నీట ముంచినా, పాలముం చినా నీదేభారం"

సరిగ్గా నెల తర్వాత వెంకటప్పయ్య సంస్థ ప్రారంభమైంది ప్రారంభోత్స వం ఘనంగా చేశాడు. ఓ దారినపోయే



మంత్రిగారిని సభకి అధ్యక్షుడ్నిచేశాడు ఎలక్షన్ల కాలమూ దగ్గర్లో వుండికనక ఎడ్వాన్సు ఓట్లకు అయినా వప్పు కున్నారు.

ఉపన్యాసాల జోరియ్యారు. సిని మాల్లో తక్కువగా గుడ్డలువాడే అమ్మాడి చేత నాట్యప్రదర్శన ఏర్పాటుచేశాడు.

దీంతో ప్రచారం బాగా జరిగింది అప్పటినుంచే వెంకటప్పయ్య ఆఫీ సులో ఎడ్మి క్యూలు! సిఫార్సులు!

గల్లాపెట్టె పెరిగి పెద్దదయింది.

సైకిల్ వాడే టప్పయ్య అంబాసి డర్ వాడుతున్నాడు నేడు టౌన్‌లో వి ఐ పి!

"ఓరబ్బీ నీమాట వినకపోతే పాడై పోదును మా గొప్ప ఉపకారం చేశావు ఏటికావాలో అడుగు"

"మా బేబీకి యు కేజీలో సీటు...."

"ఛీ పోదివే....నన్ను అవమాన పరిచీకు"

వెంకటప్పయ్య కాన్వెంటు పెట్టి ప్రజల వీక్నెస్‌ని గొప్పగా క్యాష్ చేసు కుంటున్నా నేను అసూయ పడలేదు అతడికి వచ్చే లాభం కంటే నేనూ గొప్పగా సుఖపడ్డాను.

ఆయనే సీటుకోసం వేటకి బయలు దేరనక్కర లేకపోయింది.. వెంకట ప్పయ్య చదువులతల్లి ఆలయానికి పూజారి. అతడికున్న ఏకైక క్వాలిఫి కేషను ?! ★